# అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మహ్మద్ షకీల్
- ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరిన కురుమ సంఘం నాయకులు



కురుమ సంఘం నాయకులు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా మాట్లాడుతున్న బోధన్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మహ్మద్ షకీల్

బోధన్, నవంబర్ 20: అన్ని కులాలు, మతాల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయమని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ అన్నారు. బోధన్ పట్టణం రాకాసిపేట్‌లోని కురుమ సంఘం నాయకులు పట్టణంలోని 10వ వార్డు పి.సావిత్రి గంగాధర్‌గౌడ్, 11వ వార్డు కౌన్సిలర్ తోకల లక్ష్మి గంగారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన కురుమ సంఘం నాయకులకు బోధన్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా షకీల్ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయమని అన్నారు. గొల్ల కురుమల వృత్తిని ప్రోత్సాహించేందుకు గొర్రెల కొనుగోలు పథకాన్ని ప్రభుత్వం అమలుచేసిందన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన కురుమ సంఘం నాయకుల్లో ముత్యాల రాజు, బరిగె పోశెట్టి, దుకాణం సాయిలు, నడిపి గంగాధర్, భూమ్‌శెట్టి మల్లయ్య, పేట పోశెట్టి, పేట మహేశ్, పేట రవి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పి.గంగాధర్‌గౌడ్, తోకల గంగారెడ్డి, నక్క లింగారెడ్డి, సిరవేణు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



ఎడపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నయకులు, కార్యకర్తలు



రెంజల్ మండలం కిసాన్ తండాలో బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతున్న గ్రామస్తులు

# జోరుగా 'గడపగడపకూ బీఆర్ఎస్'

**జడ్పీ వైస్ చైర్ పర్సన్ రజితా ఆధ్వర్యంలో..**

ఎడపల్లి, నవంబర్ 20: నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో గడపగడపకూ బీఆర్ఎస్ కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తున్నారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా షకీల్‌ను మరోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నారు. మండల కేంద్రంలో జడ్పీ వైస్ చైర్ పర్సన్ రజితా ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల మాదవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేరడి శ్రీరాం, సొసైటీ చైర్మన్ పోల మల్కారెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీలు బాబా, మనీషారెడ్డి, స్రవంతీ పోతన్న, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్లయ్య యాదవ్, న్యావనంది సుభాష్, జనగం మోహన్‌రెడ్డి, బంజ శంకర్, హైమద్ పాల్గొన్నారు.

**బోధన్ మండలంలో ..**

బోధన్ రూరల్, నవంబర్ 20:బోధన్ మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. సంగంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంజీవ్‌కుమర్, ప్రధాన కార్యదర్శ సిర్పా సుదర్శన్, రైతు బంధు మండల కన్వీనర్ మానిక్ వెంకట్‌రెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

సాలూర మండల కేంద్రంలో డీసీసీబీ డైరెక్టర్ గిర్దవర్ గంగారెడ్డి, బోధన్ ఎంపీపీ బుద్దెసావిత్రీ రాజేశ్వర్, ఏఎంసీ చైర్మన్ వీఆర్‌దేశాయి, బీఆర్ఎస్ సాలూర మండల అధ్యక్షుడు నర్సన్న ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా షకీల్‌ను మళ్లీ భారీ మెజార్టీ గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ సాలూరా షకీల్ తదితరులు పాల్గొన్నారు.

**బోధన్‌లో ..**

శక్కర్‌నగర్, నవంబర్ 20:బోధన్ పట్టణంలోని 35వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి వెళ్లి ఇప్పటి వరకు రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలతోపాటు, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో రూపొందించిన అంశాలను వివరించారు. సంక్షేమ పథకాలు అందాలంటే కారు గుర్తుకే ఓటు వేయాలని వారు ప్రజల కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం పట్టణ అధ్యక్షుడు రవిశంకర్ గౌడ్, వార్డు నాయకులు మాధవరావు పటేల్, జాగృతి నాయకులు వెంకట్, సాయి, శంకర్, తేజాలు ఉన్నారు.

**బీఆర్ఎస్‌కు జై కొట్టిన కిసాన్‌తండా**

రెంజల్, నవంబర్ 20: గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామని కిసాన్‌తండా గ్రామస్తులు పేర్కొన్నారు. బీఆర్ఎస్ సర్కారు చేపట్టిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు, ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలకు గ్రామస్తులు బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలిచారని సర్పంచ్ మాలవత్ జమునా విజయ్ తెలిపారు. సోమవారం గ్రామంలోని సేవాలాల్ మందిరం వద్ద గ్రామస్తులు సమావేశమై బీఆర్ఎస్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేసి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శేషుగారి భూమారెడ్డికి అందజేశారని సర్పంచ్ తెలిపారు.

**రెంజల్‌లో ..**

బోధన్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మహ్మద్ షకీల్‌ను గెలిపించాలని కోరుతూ రెంజల్ మండల కేంద్రంలో పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ మార్ల రమేశ్‌కుమార్ ఆధ్వర్యంలో బీసీ కాలనీలో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు సాయాగౌడ్, మహేందర్, బాలాజీ, రాము, చోటు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




సాలూరాలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



బోధన్‌లోని 35వ వార్డులో ఇంటింటా ఎన్నికల ప్రచారం..



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంత్, రోటరీ ప్రతినిధులు

## 'ఓటు ఒక వజ్రాయుధం'

ఆర్మూర్, నవంబర్20: 'ఓటు ఒక వజ్రాయుధం' పేరుతో రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంత్, రోటరీ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఈనెల 30న ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ వారి సేవలను అభినందించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ అధ్యక్షుడు గోపికృష్ణ, కార్యదర్శి పట్వారి తులసీ, రోటరీ ప్రతినిధులు కాంతి గంగారెడ్డి, ప్రవీణ్‌పవార్, శశిధర్ పాల్గొన్నారు.

## కిరాణా దుకాణంలో చోరీ



విచారణ చేపడుతున్న పోలీసులు

శక్కర్‌నగర్, నవంబర్ 20: బోధన్ పట్టణం రాకాసీపేట్‌లోని ఓ కిరాణా దుకాణంలో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. సోమవారం యజమాని ఉదయం షాపు తెరిచేందుకు వచ్చే సరికి షెట్టర్ తాళాలు పగులగొట్టి ఉన్నాయి. వెంటనే ఆయన పోలీసులకు సమాచారం అందించారు. పట్టణ పోలీసులు వచ్చి పంచనామా నిర్వహించారు. దుకాణంలో ఉంచిన రూ. 3.5లక్షల నగదుతోపాటు, కొంత కిరాణా వస్తువులను చోరీకి పాల్పడినట్లు యజమాని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సంఘటనలో క్లూస్‌టీం అధికారులు ఆధారాలు సేకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ బీడీ ప్రేమ్‌కుమార్ తెలిపారు.

## నిందితుడిపై చర్యలు తీసుకోవాలి '

నందిపేట్, నవంబర్ 20: నిందితునిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కౌల్‌పూర్ గ్రామస్తులు నందిపేట్‌లోని వివేకానంద చౌరస్తా వద్ద సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఈనెల 10న కౌల్‌పూర్ వద్ద అదే గ్రామానికి చెందిన గొంగటి సురేశ్(35) బైక్‌పై వెళ్తుండగా తల్వేద గ్రామానికి చెందిన ఐనార్ల రాజేశ్వర్ కారుతో ఢీకొట్టాడని అన్నారు. దీంతో బైక్‌పై ఉన్న గొంగటి సురేశ్ తీవ్రంగా గాయపడ్డాడని పేర్కొన్నారు. దవాఖానలో చికిత్స పొందుతూ ఈనెల 12న మృతి చెందాడని, దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశామని ఆందోళనకారులు తెలిపారు. ఈ కేసుపై పోలీసులు జాప్యం చేస్తున్నారని అన్నారు. రోడ్డు ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సుమారు గంటపాటు రోడ్డుపై ఆందోళన చేపట్టడంతో ఇరు వైపులా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ఆర్మూర్ రూరల్ సీఐ గోవర్ధన్‌రెడ్డి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. నిందితుడిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ప్రమాదానికి కారణమైన ఐనార్ల రాజుపై కేసు నమోదు చేశామని, తక్షణమే చర్యలు తీసుకుంటామని ఎస్సై రాహుల్ తెలిపారు.



నందిపేట్‌లో రాస్తారోకో చేస్తున్న కౌల్‌పూర్ గ్రామస్తులు